క్లుప్తంగా

హైకోర్టు ఏజీపీగా సూర్యాపేట వాసి


టి.రవికుమార్

చివ్వెంల(సూర్యాపేట) : తెలంగాణ రాష్ట్ర హైకోర్టు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ (ఏజీపీ)గా సూర్యాపేట పట్టణానికి చెందిన టి.రవికుమార్ ఎంపికయ్యారు. ఈ మేరకు బుధవారం ప్రభుత్వం ఉత్వర్వులు జారీ చేసింది. ఆయన 2008లో హైదరాబాద్‌లోని మహాత్మాగాంధీ యూనివర్సిటీలో లా డిగ్రీ పూర్తి చేసి 2011నుంచి హైకోర్టులో అడ్వకేట్‌గా పనిచేస్తున్నారు. రవికుమార్ నియామకం పట్ల పట్టణవాసులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

నాగారం : బిక్కేరువాగు నుంచి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్‌ఐ పి.వెంకట్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. మండలంలోని పేరబోయినగూడెం సమీపంలో ఉన్న బిక్కేరు వాగు నుంచి అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లను పేరబోయినగూడెం, నాగారం గ్రామశివారుల్లో పట్టుకొని సీజ్ చేసి, కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడిగా పల్లేటి లక్ష్మణ్


పల్లేటి లక్ష్మణ్

భానుపురి (సూర్యాపేట) : సూర్యాపేట పట్టణంలో బుధవారం టీఎస్ ఎమ్మార్పీఎస్ జిల్లా సదస్సును రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చింతా బాబుమాదిగ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సదస్సులో పట్టణానికి చెందిన పల్లేటి లక్ష్మణ్ సమితి జిల్లా అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. ఈ మేరకు సమితి రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపన్న లక్ష్మణ్‌కు నియామక పత్రం అందజేశారు. అలాగే జిల్లా గౌరవ అధ్యక్షుడిగా దుబ్బ రమేష్‌మాదిగ, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మేళ్లచెరువు ముక్కంటి, ప్రధాన కార్యదర్శిగా ఉపేందర్, అధికార ప్రతినిధిగా పెద్దపంగు కాటమయ్య, ఉపాధ్యక్షుడిగా వంగాల వెంకన్న, రెడపంగు కాశయ్య, ప్రచార కార్యదర్శులుగా పోతురాజు వెంకన్న, కందుకూరి వీరబాబు, బొల్లెపాగు స్వామిని ఎన్నుకున్నారు. రాష్ట్ర కమిటీలోకి రాష్ట్ర అధికార ప్రతినిధిగా మరికంటి అంబేద్కర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పడిదల రవికుమార్, ప్రచార కార్యదర్శిగా రావూరి విజయభాస్కర్, కార్యదర్శిగా కత్తి రవీంద్ర, సహాయ కార్యదర్శిగా దంతాల వెంకటయ్యను ప్రకటించారు.

ఉద్యోగ విరమణ కార్యక్రమంలో పాల్గొనాలి


సూర్యాపేట : హైదరాబాద్‌లోని తార్నాకలో గురువారం నిర్వహించే టీఎంయూ రాష్ట్ర కార్యదర్శి బి.పుల్లయ్య ఉద్యోగ విరమణ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి రేసు శ్రీనివాస్‌గౌడ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పుల్లయ్య 23ఏళ్లుగా వివిధ హోదాల్లో ఆర్టీసీ సంస్థ అభివృద్ధికి కృషి చేశారని అన్నారు. నేడు హైదరాబాద్‌తో పాటు మార్చి 2న నల్లగొండలో జరిగే ఉద్యోగ విరమణ కార్యక్రమానికి అభిమానులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు.

ఘనంగా సామూహిక జన్మదినం


వేడుకల్లో పాల్గొన్న సభ్యులు

భానుపురి (సూర్యాపేట) : పట్టణంలోని తెలంగాణ ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కార్యాలయంలో బుధవారం రిటైర్డ్ ఉద్యోగుల సామూహిక జన్మదినోత్సవాన్ని ఆ సంఘం మండల అధ్యక్షుడు దండా శ్యాంసుందర్‌రెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫిబ్రవరిలో జన్మదిన వేడుకలను జరుపుకున్న ఎనిమిది మంది రిటైర్డ్ ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్.సుదర్శన్‌రెడ్డి, కోశాధికారి ఎస్.హమీద్‌ఖాన్, వి.రాములు, వి.రాంరెడ్డి, కె.సురేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ చైర్మన్‌కు సన్మానం


చైర్మన్ గిరిధర్‌రెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

నూతనకల్ : తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ చైర్మన్‌గా ఎన్నికైన తీగల గిరిధర్‌రెడ్డిని మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. రాజకీయ జీవితంలో నిస్వార్థంగా పనిచేసి ప్రజల తరుపున నిలబడిన వ్యక్తిని చైర్మన్‌గా ప్రకటించడం హర్షనీయమన్నారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

సూర్యాపేటటౌన్ : జిల్లా కేంద్రంలోని త్రివేణి, అంజలి స్కూళ్లలో బుధవారం సైన్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా త్రివేణి పాఠశాలలో ఏర్పాటు చేసిన సైన్స్‌ఎక్స్‌పోను వరంగల్ కాకతీయ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ బి.వెంకటరత్నం, అసిస్టెంట్ ప్రొఫెసర్ వై.ప్రశాంతి హాజరై ప్రారంభించి మాట్లాడారు. దేశం గర్వించదగిన భౌతిక శాస్త్రవేత్త, నోబెల్ బహుమతి గ్రహీత సీవీ రామన్ అని కొనియాడారు. కార్యక్రమాల్లో ఆయా పాఠశాలల ప్రిన్సిపాళ్లు హరి, వెంపటి అజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

చివ్వెంల(సూర్యాపేట) : మండల పరిధిలోని తిమ్మాపురం జెడ్పీ ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తయారు చేసిన పరికరాలు రోబోట్, చంద్రయాన్-3 ఉపగ్రహం రాకెట్ నమూనా, సులువుగా విత్తనాలు వేసే పరికరం, మంకీగన్, సులువుగా బరువులు మోసే యంత్రం, నీటిని శుద్ధి చేసే విధానం, కాంతి దర్పణాలు, విద్యుత్ ప్రవనం, వంటి పరికరాలు తయారు చేసి ప్రదర్శించారు. అదే విధంగా చిత్రలేఖనం, క్విజ్, వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. అనంతరం ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ఎ.రేణుక, ఉపాధ్యాయులు, పబ్బతి వెంకటేశ్వర్లు, పరమేష్, చిట్టిప్రోలు గిరిప్రసాద్, ప్రసన్నకుమార్, తమీమ్ సుల్తానా, కవిత పాల్గొన్నారు.

నాగారం : మండల పరిధిలోని పసునూర్ మోడల్ స్కూల్‌లో బుధవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ప్రిన్సిపల్ కుంట రమేష్‌కుమార్ సీవీ రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. విద్యార్థులు సైన్స్‌పై అవగాహన పెంచుకోవాలన్నారు. ప్రముఖ భౌతిక శాస్త్రవేత్త సర్ సీవీ రామన్ నాడు అధునాత పరికరాలు లేకపోయినా తన ఆలోచనలతో రామన్ ఎఫెక్ట్‌ను కనుగొన్నాడని కొనియాడారు. అనంతరం విద్యార్థులకు సైన్స్ ఎగ్జిబిషన్, చిత్రలేఖనం, వ్యాసరచన, రంగోళి, క్విజ్, ఉపన్యాసం పోటీలను నిర్వహించి, ఉత్తమ ప్రదర్శన చేసిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు శ్రీనివాస్, రాజ్‌కుమార్, మానసవీణ, సెరినా, ఉపాధ్యాయులు ఎం.రమేష్, కావలి కార్తీక్, భూతం యాకమల్లు, రాజేందర్, కర్ణాకర్, రోజా, హరిత, గణేష్, నాగరాజు, సాయి, మహేష్, నరేష్ పాల్గొన్నారు.

తుంగతుర్తి : మండల కేంద్రంలోని శ్రీ విద్యాభారతి ఉన్నత పాఠశాలలో బుధవారం సైన్స్‌డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఉపాధ్యాయులు సర్ సీవీ రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులు సైన్స్, వివిధ ప్రయోగాలు చేసి ప్రదర్శించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు ఎండీ నజీరోద్దీన్, వెంకటగోపాల్, హెచ్‌ఎం మల్లయ్య, ఉపాధ్యాయులు ఈరోజీ, సంధ్య, కోట వెంకటగోపాల్, సురేష్, సరిత, అంబటి రమేష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి (తుంగతుర్తి) : మండలంలోని వెలిశాల ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్‌ఎగ్జిబిషన్‌ను ఎంఈఓ శాంతయ్య పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో హెచ్‌ఎం అశోక్‌రెడ్డి, ఉపాధ్యాయులు ఖాదర్‌బాషా, మల్లయ్య, నగేష్, దస్తగిరి, మోహన్‌కుమార్, రామాంజయ్య, సంతోష్, ఉపేందర్, ఎల్లమ్మ, చారి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు లక్ష్యసాధనకు కృషి చేయాలి

నూతనకల్ : విద్యార్థులు లక్ష్యసాధనకు కృషి చేసి జీవితంలో స్థిరపడాలని పాఠశాల కరస్పాండెంట్ మారగాని వెంకట్‌గౌడ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని నాగార్జున ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జాతీయ సైన్స్ దినోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతి విద్యార్థి పాఠశాల స్థాయి నుంచే లక్ష్యాన్ని నిర్దేశించుకొని దానికి అనుగుణంగా కృషిచేసి ప్రయోజకులు కావాలని సూచించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన పలు ప్రయోగాలను పరిశీలించారు. అనంతరం ప్రతిభకనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం మారగాని విజయలక్ష్మి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


సూర్యాపేటటౌన్ : త్రివేణి పాఠశాలలో సైన్స్ ఫేర్‌ను పరిశీలిస్తున్న కాకతీయ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ వెంకటరత్నం


చివ్వెంల(సూర్యాపేట) : తిమ్మాపురం పాఠశాలలో విద్యార్థులు తయారు చేసిన పరికరాల ప్రదర్శన, పాల్గొన్న ఉపాధ్యాయులు


నూతనకల్ : సైన్స్ ప్రయోగాలను ప్రదర్శిస్తున్న విద్యార్థులు


నాగారం : సీవీ రామన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు.


తుంగతుర్తి : శ్రీ విద్యాభారతి ఉన్నత పాఠశాలలో సైన్స్‌డేలో పాల్గొన్న విద్యార్థులు


తిరుమలగిరి (తుంగతుర్తి) : వెలిశాలలో సైన్స్ ప్రదర్శనను పరిశీలిస్తున్న ఎంఈఓ శాంతయ్య


అంజలి స్కూల్‌లో సైన్స్ ఫేర్‌ను ప్రదర్శిస్తున్న విద్యార్థులు

దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ పూజలు


పూజలు చేస్తున్న మహేందర్‌కుమార్

అర్వపల్లి : అర్వపల్లిలోని శ్రీయోగానంద లక్ష్మీ నర్సింహస్వామి దేవాలయాన్ని దేవాదాయ శాఖ ఉమ్మడి నల్లగొండ జిల్లా అసిస్టెంట్ కమిషనర్ కె.మహేందర్‌కుమార్ బుధవారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. అనంతరం ఆలయంలో నర్సింహస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ విశిష్టతను దేవాలయ ప్రధాన అర్చకుడు అర్వపల్లి రాంబాబుఅయ్యంగార్ వివరించారు. అలాగే ఏసీ మహేందర్‌కుమార్‌ను దేవాలయ కమిటీ చైర్మన్ అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి సన్మానించారు.

ఇరిగేషన్ డీఈఈపై చర్యలు తీసుకోవాలి

నాగారం : మండలంలోని వర్ధమానుకోట గ్రామశివారులో ఉన్న పెద్దిన్ చెరువులోని నీటిని కాంట్రాక్టర్ చేపలు పట్టేందుకు విడుదల చేసి వృథా చేస్తున్నాడని, అతడిపై చర్యలు తీసుకోకుండా కాంట్రాక్టర్‌కు మద్దతు పలుకుతున్న ఇరిగేషన్ డీఈఈ పిచ్చయ్యపై చర్యలు తీసుకోవాలని చెరువు ఆయకట్టు రైతులు బుధవారం డిమాండ్ చేశారు. ఈ విషయంపై రైతులు డీఈఈని ప్రశ్నించగా దురుసుగా ప్రవర్తించి దూషించడాన్ని ఆరోపించారు. సమావేశంలో రైతులు మేడి మల్లేష్, వడ్డే వెంకటయ్య, వంగూరి సోమనర్సయ్య, ఇటికాల మహేందర్, వడ్డే మల్లేష్, రమేష్, కిరణ్ పాల్గొన్నారు.

డిగ్రీ ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ

సూర్యాపేటటౌన్ : ఎంజీ యూనివర్సిటీ ప్రకటించిన డిగ్రీ 1, 3, 5వ సెమిస్టర్ ఫలితాల్లో జిల్లా కేంద్రంలోని స్పందన డిగ్రీ కళాశాల విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ బాల్తు సైదారావు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఆయన బుధవారం కళాశాలలో అభినందించారు.

గ్రామాల్లో నీటి సమస్య రాకుండా చూడాలి

- ఎమ్మెల్యే మందుల సామేల్

తిరుమలగిరి : రానున్న వేసవిలో గ్రామాల్లో తాగునీటి సమస్య రాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. బుధవారం పట్టణంలోని ఆయన నివాసంలో మిషన్ భగీరథ నీటి సరఫరాపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలోని 297 ఆవాస ప్రాంతాల్లో ఏ గ్రామంలో కూడా నీటి సమస్య తలెత్తవద్దని ఆదేశించారు. గ్రామాల్లో పైప్‌లైన్లను సరిచేయాలని కోరారు. ఎస్‌డీఎఫ్ నిధుల కింద తాగునీటి అవసరాలకు రూ.కోటి 70లక్షల నిధులు ఖర్చు చేయనున్నట్టు తెలిపారు. మిషన్ భగీరథ నీరు రాని చోట గ్రామాల్లో ఉన్న రైతుల నుంచి బోర్లను అద్దెకు తీసుకుని సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. సమావేశంలో ఈఈలు కరుణాకర్‌రెడ్డి, వై.శ్రీనివాస్‌రావు, డీఈఈలు రాజేందర్, గుండురావు, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.


మిషన్ భగీరథ అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సామేల్

గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం


సీసీరోడ్డు నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న ఎంపీపీ రేణుక

అర్వపల్లి : గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందని ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్ అన్నారు. బుధవారం జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలో ఉపాధిహామీ నిధులు రూ.10లక్షలతో చేపట్టనున్న సీసీరోడ్డు పనులను ఆమె ప్రారంభించి మాట్లాడారు. ఎమ్మెల్యే మందుల సామేలు గ్రామ గ్రామానికి మంజూరు చేసిన ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులతో సీసీరోడ్లు, డ్రెయినేజీలు నిర్మించుకోవాలని కోరారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నర్సింగ శ్రీనివాస్‌గౌడ్, ఎంపీడీఓ సందీప్‌కుమార్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శిగ నసీర్‌గౌడ్, పంచాయతీ కార్యదర్శి నెహ్రూనాయక్, దాసరి సోమయ్య, బింగి కృష్ణమూర్తి, బొల్లం సైదులు, ఆకారపు శ్రీను, దాసరి బాబూరావు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

రైతు ఉద్యమాల అణిచివేతకు మోదీ కుట్ర

తిరుమలగిరి (తుంగతుర్తి) : రైతులను, రైతాంగ ఉద్యమాల అణిచివేతకు ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా కుట్ర పన్నుతున్నారని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు కొలిశెట్టి యాదగిరిరావు ఆరోపించారు. బుధవారం పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వ్యవసాయ రంగాన్ని నాశనం చేసే డబ్ల్యూటీఓ షరతులను భారత ప్రభుత్వం ప్రతిఘటించాలని అన్నారు. రైతులపై బుల్లెట్లు, టియర్ గ్యాస్ ద్వారా దాడులు చేస్తున్నారని, వందలాది ట్రాక్టర్లను ధ్వంసం చేస్తున్నారని విమర్శించారు. రైతు వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకుని రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. సమావేశంలో మండల కన్వీనర్ ఉప్పలయ్య, కడెం లింగయ్య తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న యాదగిరిరావు

ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్షలు

తుంగతుర్తి : మండల కేంద్రంలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం పరీక్షలు బుధవారం పారంభమయ్యాయి. తుంగతుర్తిలోని రెండు పరీక్షా కేంద్రాల్లో గిరిజన గురుకుల కళాశాలలో 196మంది విద్యార్థులకు గాను 181మంది, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 247మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు పరీక్ష నిర్వాహకులు తెలిపారు.

తిరుమలగిరి (తుంగతుర్తి) : మండల కేంద్రంలోని మోడల్‌స్కూల్, తిరుమల సహకార జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రాల్లో ఇంటర్ పరీక్షలు బుధవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మోడల్ స్కూల్‌లో 256మంది విద్యార్థులకు గాను 181మంది విద్యార్థులు, తిరుమల కాలేజీలో 214 మందికి గాను 204మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు పరీక్షా కేంద్రాల చీఫ్ వేముల బాలరాజు తెలిపారు.

ఆత్మకూర్ (ఎస్) : మండలంలోని నెమ్మికల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రంలో ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు బుధవారం నుంచి ప్రారంభమయ్యాయి. మొదటి రోజు 218మంది విద్యార్థులకు 197మంది పరీక్ష రాసినట్లు కళాశాల చీఫ్ సూపరింటెండెంట్ రాకేష్‌కుమార్, డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్ వెంకటకృష్ణమాచార్యులు తెలిపారు.


తిరుమలగిరి (తుంగతుర్తి) : మోడల్‌స్కూల్‌లో విద్యార్థులను తనిఖీ చేస్తున్న అధికారులు

ఆయిల్‌పామ్ సాగుతో అధిక ఆదాయం

అర్వపల్లి : ఆయిల్ పామ్ తోటల సాగుతో రైతులు అధిక ఆదాయం పొందవచ్చని తుంగతుర్తి డివిజన్ ప్రాంతీయ ఉద్యానశాఖ అధికారిణి స్రవంతి అన్నారు. మండల పరిధిలోని కాసర్లపహాడ్, కొమ్మాల, తిమ్మాపురం గ్రామాల్లో సాగులో ఉన్న ఆయిల్ పామ్ తోటలను బుధవారం ఆమె పరిశీలించి మాట్లాడారు. నీటి వసతి ఉన్న రైతులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే రాయితీలను సద్వినియోగం చేసుకొని ఆయిల్ పామ్ తోటలను సాగుచేయాలని సూచించారు. కార్యక్రమంలో పతంజలి ఆయిల్ కంపెనీ ఫీల్డ్ అధికారి వి.శశికుమార్, ఫీల్డ్ సూపర్‌వైజర్ రంగు ముత్యంరాజు, డ్రిప్ కంపెనీ సిబ్బంది సైదులు, నర్సింహ పాల్గొన్నారు.

వైభవంగా శ్రీలక్ష్మీతిరుపతమ్మగోపయ్య జాతర

పెన్‌పహాడ్ : మండలంలోని చీదెళ్ల గ్రామంలో ఐదురోజుల పాటు నిర్వహించే శ్రీలక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య జాతర బుధవారం నాలుగో రోజు వైభవంగా నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దేవతామూర్తులకు పూజలు నిర్వహించారు. అదే విధంగా రామన్నగూడెంలో దేవతమూర్తుల విగ్రహాలను ఊరేగింపు నిర్వహించారు. రాత్రి ఆలయం వద్ద జబర్దస్ కళాకారులు వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ జాతర గురువారం ఐదోరోజు స్వామిఅమ్మవార్ల కల్యాణంతో ముగియనుంది. మిడిశనమెట్ల శివ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని దేవాలయ కమిటీ చైర్మన్ మోదుగు నర్సిరెడ్డి, మాజీ సర్పంచ్ పరెడ్డి సీతారాంరెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ జూలకంటి వెంకట్‌రెడ్డి, వైస్‌చైర్మన్ రాజీవ్‌గాంధీ, జాల సైదులు, గోవిందు, పిచ్చయ్య, వరికల్లు శ్రీను, వెన్న సైదిరెడ్డి, కీర్తి వెంకట్రావు, ఎడ్ల వెంకట్‌రెడ్డి, రణబోతు శ్రీనివాస్‌రెడ్డి, చింత రాంబాబు, జూలకంటి రాజశేఖర్‌రెడ్డి, షేక్ చాంద్, విలాసకవి వెంకటరాజు, అంజిబాబు పాల్గొన్నారు.


అలంకరణలో దేవతామూర్తుల విగ్రహాలు

విజేతలకు బహుమతులు అందజేత

మండల పరిధిలోని చీదెళ్ల గ్రామంలో శ్రీలక్ష్మీతిరపతమ్మగోపయ్య స్వాముల జాతర సందర్భంగా నిర్వహించిన తెలుగు రాష్ట్రాల స్థాయి ఇన్విటేషన్ కబడ్డీ పోటీలు బుధవారం రాత్రి ముగిశాయి. ఈ పోటీల్లో ప్రథమ బహుమతి సూర్యాపేట జిల్లా జట్టు, ద్వితీయ బహుమతి మిషన్ బరాఖత్‌గూడెం, తృతీయ బహుమతి వైజాగ్, చతుర్థ బహుమతి ఆర్‌ఆర్‌సీ రైల్వే, పంచమ బహుమతి మహబూబ్‌నగర్, షష్టమ బహుమతి చిన గంజామ్, సప్తమ బహుమతి సిద్ధిపేట, పంచమ బహుమతి చీదెళ్ల జట్లు గెలుచుకున్నాయి. ఈ సందర్భంగా గెలుపొందిన విజేతలకు దేవాలయ కమిటీ చైర్మన్ మోదుగు నర్సిరెడ్డి, మాజీ సర్పంచ్ పరెడ్డి సీతారాంరెడ్డి బహుమతులు అందజేశారు. ఆలయ పునఃనిర్మాణ దాతలు నగదు పురస్కారం, షీల్డులు మద్రిపెల్లి ఉపేందర్ అందజేశారు. కార్యక్రమంలో ఆలయ వైస్‌చైర్మన్ రాజీవ్‌గాంధీ, పిచ్చయ్య, గోవిందు, జాల సైదులు, సీతారాం పాల్గొన్నారు.


విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఆలయ చైర్మన్ నర్సిరెడ్డి, మాజీ సర్పంచ్ సీతారాంరెడ్డి

వైభవంగా చక్రతీర్థం, పూర్ణాహుతి


చక్రస్నానం చేయిస్తున్న అర్చకులు

అర్వపల్లి : అర్వపల్లిలోని స్వయంభూ శ్రీయోగానంద లక్ష్మీనర్సింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం చక్రతీర్థ మహోత్సవం, పూర్ణాహుతి కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. అదే విధంగా నిత్యారాధనల అనంతరం పారాయణీకులచే నిత్యాహవనం, మూలమంత్ర, మూర్తిమంత్ర జపాలను జరిపారు. అనంతరం స్వామి ఉత్సవ విగ్రహానికి చక్రస్నానం చేయించారు. అలాగే యాగశాలలో పూర్ణాహుతి, తిరుమంజనం కార్యక్రమాన్ని జరిపారు. చివరగా ధ్వజారోహణం సందర్భంగా ధ్వజస్తంభానికి ఉంచిన ధ్వజపటాన్ని అవరోహన(దించడం) వేద మంత్రాల మధ్య చేశారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రదక్షిణలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలను తిలకించడానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు దరూరి యోగానందచారి, ఉత్సవ కమిటీ చైర్మన్ అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు మోరపాక సత్యం, యాజ్ఞికుడు మాధావాచార్యులు, అర్చకులు రాంబాబుఅయ్యంగార్, శేషాద్రిదీక్షిత్, పవన్‌కుమార్, ధర్మకర్తలు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

విరాళాలు అందజేత


విరాళాలు అందజేస్తున్న వాసుదేవరెడ్డి

మద్దిరాల : మండలంలోని కుక్కడం గ్రామంలో త్వరలో నిర్వహించే బొడ్రాయి, ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన, శివాలయ నిర్మాణంతో పాటు విగ్రహాల ప్రతిష్ఠాపన, మహంకాళి గుడి నిర్మాణానికి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ముక్కాల వాసుదేవరెడ్డి రూ.1,25,116లను, గునిగంటి రమేష్ రూ.15,116లు, వల్లపు రాములు రూ.10,116లు బుధవారం విరాళంగా అందజేశారు.

పాఠశాలల్లో స్వపరిపాలన దినోత్సవం

సూర్యాపేటటౌన్ : పట్టణంలోని మోంటిస్సోరి ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ రవీందర్ రెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఆత్మకూర్ (ఎస్) : మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ పాత్రలతో ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం శంకర్, ఉపాధ్యాయులు సుదర్శన్‌రెడ్డి, చంద్రశేఖర్, అన్నపూర్ణాచారి, దుర్గాప్రసాద్‌రెడ్డి, మల్లీశ్వరి, యాదమ్మ, మల్లారెడ్డి, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

మద్దిరాల : మండలంలోని చిన్ననెమిల జెడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం శ్రీనివాస్, హుస్రున్, ఉపేందర్‌రెడ్డి, యాకయ్య, సాల్మన్, ప్రదీప్‌కుమార్, అవిలయ్య, ఉపేందర్, మధుకర్, విద్యార్థులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : మండలంలోని కొత్తగూడెం ప్రాథమిక పాఠశాలలో బుధవారం స్వపరిపాలన దినోత్సవాన్ని జరుపుకున్నారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం పరమేష్, ఉపాధ్యాయులు విజయ్‌కుమార్, పర్వీనా పాల్గొన్నారు.

నూతనకల్ : మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రజాప్రతినిధులు, అధికారులుగా పాత్రలు నిర్వహించి ఆకట్టుకున్నారు. అనంతరం ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎంఈఓ రాములునాయక్, హన్మంతరావు, మల్లయ్య, బోసు బాబు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


సూర్యాపేటటౌన్ : వేడుకలో పాల్గొన్న విద్యార్థులు


ఆత్మకూర్ (ఎస్)లో..


తుంగతుర్తిలో..


నూతనకల్ : వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు


మద్దిరాల : ఉపాధ్యాయులతో విద్యార్థులు